




నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్ట బందోబస్త్ : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం సమీపంలోని గణేష్ ఘాట్, పెన్నానది ప్రాంతంలో గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో పటిష్టంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేందుకు పోలీసు యంత్రాంగాన్ని సన్నదం చేశామని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గణేష్ ఘాట్ పెన్నా నది తదితర నిమజ్జన ప్రదేశాలలో భక్తుల తాకిడికి తగిన విధంగా పోలీసుశాఖ ఇతర ప్రభుత్వ విభాగాలు మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్ , అగ్నిమాపక శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి

సారు...సారు వదిలేండయ్యా..!

- గణేష్ విగ్రహ తయారీదారులు అవేదన
- పోలీసు అధికారుల దురుసు ప్రవర్తనలు
- అడుగడుగునా ఆటంకాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వినాయక చవితి, గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజలందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కులం, మతం, ప్రాంతాలకు తేడా లేకుండా, పల్లెలు, పట్టణాలు, వీధులు అంతా గణేష్ నామస్మరణం చేస్తారు. ఇళ్లల్లోనూ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇదే సమయంలో కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఏడాది పాటు వినాయక విగ్రహాల తయారీదారు చేసుకొని అమ్ముకునే సమయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్‌పి ప్రత్యేక దృష్టి పెట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో అచ్చులతో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. కోవూరు, నెల్లూరు ముత్తుకూరు రోడ్డు, భక్తవత్సలనగర్, కొత్తూరు, రామూర్తినగర్‌తోపాటు అన్ని ప్రాంతాల్లో విగ్రహాలు తయారీ చేస్తారు. కుటుంబాలతో బార్య, పిల్లలతో ఇక్కడే కాపురాలుంటారు. ఒక్క రోజు కోసం నెలల తరబడి పనులు చేస్తారు. విగ్రహాలు తయారు చేసిన తరువాత పూర్తిగా అమ్ముడు కావడం లేదు. గతంలో కరోనాతో రెండేళ్లు పండుగ జరుపుకోకపోవడంతో విగ్రహ తయారీ వ్యాపారులు భారీగా నష్టపోయారు. కొందరు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి, కూలీ చెల్లించి విగ్రహాలు తయారీ చేయి స్తున్నారు. ఒక వినోదం పక్కన ఎంతో కష్టం దాగి ఉంది. ఒక సంవ త్సరం ఆదాయాలు వస్తుండగా, మరో ఏడాది నష్టాలు చూస్తున్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాపితంగా 2500 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ప్రతి వీధిలోనూ, వార్డులు, గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారు. మూడో రోజు, ఐదో రోజు, తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తున్నారు. ఇందుకు సంబందించి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంత బాగున్నా విగ్రహతయారీ దారులు, నిర్వహకులను కొందరు పోలీసు అధికారులు ఇబ్బందులు గురిచేస్తు న్నారని విమర్శలు వస్తున్నాయి. ఎస్‌పి తిరుమ లేశ్వరరెడ్డి పదేపదే చెబుతున్నా కొందరు అధికారులు మారడం లేదు.

సార్..సార్ వదిలేయండి..!

వినాయక విగ్రహాల తయారీ దారులను కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిస్తున్నారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో విగ్రహాలు తయారీ చేసి , విక్రయించే సమయంలో " ఏ ఎవరు అనుమతి ఇచ్చారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది...అమ్మడానికి లేదు.. మళ్లీ ఇలా జరిగితే అరెస్ట్ చేస్తాం" అంటూ భయబ్రాంతులకు గురిచేసి, తరువాత కొందరిని పోలీసులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నం చేయడంతో స్థానికులు అడ్డుకున్నారు. వదిలేసిన తరువాత వ్యాపారుల నుండి భారీ మొత్తంలో కొందరు పోలీసు అధికారులు జేబుల్లో వేసుకున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో సాకు చూపించి , భయపెట్టి, పెద్ద మొత్తంలో నగదు వసూళ్లు చేసినట్లు తెలిసింది. ఎస్‌పి ప్రత్యేక దృష్టిపెట్టి విగ్రహాలు అమ్ముకొడానికి అనుమతి ఇవ్వడం, ఇబ్బందులు లేకుండా చూడాలని వ్యాపారులు కోరుతున్నారు.



రేబాల వీధిలో కొలువుతీరిన గవ్వల వినాయకుడు



మాట్లాడుతున్న నాయకులు

సామాజిక న్యాయం కోరుతూ..

29న విజయవాడలో మహాధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

దళితుల హక్కుల కోసం.. సామాజిక న్యాయం కోసం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా ఈ నెల 29న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తుందని, ఆ కార్యక్రమానికి అధిక సంఖ్యలో దళిత మేధావులు పాల్గొని ప్రభుత్వానికి తమ వాణి వినిపించాలని కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని టౌన్ హాల్ ప్రాంగణంలోని మినీ సమావేశ మందిరంలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశానికి కెవిపిఎస్ నాయకులు ఎ.తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.పుల్లయ్యలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరు కార్చే 41 సిఆర్‌పి ప్రకారం బెయిల్ మంజూరు చేయడం దారుణమన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు , హత్యలు, మహిళలపై అత్యాచార కేసులు విచారించడానికి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయడంతోపాటు కులవివక్షత, అంటరానితనంపై ప్రభుత్వమే ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు.బిజెపి మతోన్మాద శక్తులు, మనువాద రాజ్యాంగం అమలుకు చేస్తున్న కుట్రలను ఆరంభంలోనే త్రిప్పికోట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమస్యలన్నింటిపై ఈ నెల 26వ తేది వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో జాతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నేలపాటి రఘురామయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, జొన్నలగడ్డ వెంకమ్మరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, గోని దయాకర్, ఆత్మకూరు నాగయ్య, జి పెంచలయ్య, శ్రీపతి వెంకయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు. తాళ్లూరు మాల్యాద్రి నక్క రాదయ్య, ముత్యాల నాగయ్య, బీసీ భాస్కర్, కోరికల విజయమ్మ, పి దేవ కుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నూకలపాటి రమణయ్య బి టి ఏ నాయకులు, దైవాధీనం అడ్వకేట్, వై సుధాకర్ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు, కుడుముల సుబ్బారావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఎంప్లాయిస్ నాయకులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల వర్గీకరణకు

చట్టబద్ధత కల్పించాలి..

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ :75 సంవత్సరాలుగా ఏకపక్షంగా దోచుకుంటున్న ఓ సామాజిక వర్గపు బెదిరింపులకు కేంద్ర ప్రభుత్వం భయపడుతుందని ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో నైనా షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు మాదిగ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ బాధ్యత రాహిత్యాన్ని నిరసిస్తూ నెల్లూరు విఆర్సి సెంటర్లో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నేతలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుండి ఏకైక కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారని ఆయన మా ఆవేదనను కేంద్రానికి వినిపించడంలో విఫలమవుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని దానిని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నేతలు సూరి పాక వాసుదేవరావు, గోసాల సుధాకర్, పందిటి అంబేద్కర్, రమేష్, వెంకటేశ్వర్లు, ఉదయ్ కష్ణ, లక్ష్మయ్య, ఏసు, జయరాజు, తిరుపతి, పెంచలయ్య పాల్గొన్నారు.



బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి- కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా స్త్రీ, పురుషుల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక ఈనెల 24 ఆదివారం కందుకూరు టిఆర్‌ఆర్ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతుందని పీడీ సుబ్బారావు తెలిపారు. దీనికి వయసుతో పరిమితి లేదు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు, క్రీడాకారిణులు పాల్గొనవచ్చునని తెలిపారు. 9866125955, 9849429859 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

విద్యుత్ సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు : ఒంగోలు సూపరింటెండింగ్ ఇంజినీర్ కెవిజి సత్యనారాయణ బుధవారం కందుకూరు డివిజన్, కందుకూరు టౌన్ సబ్ డివిజన్ ఎఇ,ఒఎం స్టాఫ్‌తో వర్క్స్ రివ్యూ మీటింగ్ జరిగింది. పనిని నామ్స్ ప్రకారం షెడ్యూల్ టైమ్‌లో పూర్తిచేయాలని చెప్పారు. వ్యవసాయ విద్యుత్ కోసం అప్లై చేసిన వినియోగదారులకు వెంటనే పనులను పూర్తి చేసి సర్వీసులు ఇవ్వాలన్నారు. కందుకూరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తింటి వీరయ్య కందుకూరు టౌన్ సబ్ డివిజన్ అధికారి రాఘవేంద్రరావు ,కందుకూరు టౌన్ ఏ ఈ టీవీ నరసింహం సిబ్బంది పాల్గొన్నారు.



వెంకట్రావుకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

వెంకట్రావుకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు పట్టణ వైసిపి అధ్యక్షులుగా ఎంపికైన షేక్ రఫీని , కందుకూరు మండలం వైసిపి అధ్యక్షులుగా ఎంపికైన గంగవరపు వెంకటరావును పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ అయూబ్ ఖాన్ పఠాన్, కందుకూరు మండల కన్వీనర్ మదన్ మోహన్ రెడ్డి , కో-కన్వీనర్ మహేష్ ,పట్టణ కో-కన్వీనర్ అభిషేక్, జవహర్ బాషా, సందని, నవాజ్ షరీఫ్ కలిశారు.



సమావేశానికి హాజరైన సభ్యులు

ప్రజా ప్రతినిధులను గుర్తించడం లేదు..

ప్రజాశక్తి - ఉలవపాడు : అధికారులు తమను ప్రజా ప్రతినిధులుగా గుర్తించటలేదని వైస్ ఎంపిపి, ఎంపీటీసీ సభ్యులు పూకుముడిగా మండిపడ్డారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల పనితీరుపై వైస్ ఎంపిపి సయ్యద్ పజులు, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా. ఎంపిటిసిలు ఫైజున రాధమ్మ గళమెత్తారు. గత సమావేశంలో జరిగిన విష యంపై ఏ అధికారి సభాముఖంగా తెలపడం లేదని, మళ్లీ అదే విషయాన్ని అడిగితే సరైన సమాధానం దొరకలేదని పేర్కొన్నారు. ఎంపిపి మస్తానమ్మ అధ్యక్ష వహించగా ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ ఐసిడిఎస్ అధికారిని విజయమ్మ హాలో పాటు సర్పంచి మాణిక్యాల నాగలక్ష్మి, వైద్యాధికారి కె శ్రీనివాసులు, ఉలవపాడు చాకిచెర్ల వైద్యాధి కారులు డాక్టర్ ఐశ్వర్య రాజ్యలక్ష్మి పి ఆర్‌ఎఈ కోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్సి రసూల్ బాషా, పశుసంవర్ధక శాఖ ఎడి నాయుడు, గహ నిర్మాణ శాఖ ఎఇ గౌస్ బాషా ఉన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలతో నిరాహారదీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపి, తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని నేతలు అన్నారు. రాబోవు రోజులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,స్వర్ణఆంధ్రప్రదేశ్‌గా మారాలి అంటే, మనం అందరం కలిసి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల న్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు చేసినా, అక్రమ కేసులు బనాయించినా కడిగిన ముత్యంలా చంద్ర బాబు నాయుడు బయటకు వస్తారన్నారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జెన్ని రమణయ్య, దొడ్డపనేని రాజా నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కపిరి శ్రీనివాసులు, కార్పొరేటర్లు బద్దిపూడి నరసింహగిరి, చేజర్ల మహేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, అల్లాబక్షు పాల్గొన్నారు.



నెల్లూరులో..

కందుకూరు :స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో నారా చంద్రబాబు నాయుడుపై చేసిన ఆరోపణలను రుజువు చేయలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెమటలు కక్కుతున్నారని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. కేవలం రాజకీయ కక్ష తప్ప, అసలు కేసులో పసలేదన్నారు. చంద్రబాబు నాయుడుకి తోడుగా నిలవాలన్న పార్టీ పిలుపుమేరకు కందుకూరు లోని పార్టీ ఆఫీసు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం కూడా కొనసాగాయి. 7వ రోజు దీక్షలలో వలేటివారిపాలెం మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం, నేతలు దీక్షను ప్రారంభించారు. ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం మరి కొంతమంది నేతలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీక్షలో కూర్చున్నారు. దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని, స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి అవినీతి జరగలేదని ప్రజలందరికీ అర్థమైపోయిందన్నారు. కొండను తవ్వి చివరికి ఎలుకను కూడా పట్టలేకపోయారని, ఇప్పుడు ఫైబర్ నెట్ విషయంలో బాబు పై నింద మోపేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రం గురించి పట్టిం చుకోకుండా ఎన్నికలు వస్తుండడంతో టీడీపీపై మరోసారి బురద జల్లేందుకు 420 బ్యాచ్ సిద్ధమైందన్నారు.టిడిపి కార్యకర్తలతో పాటు, రాష్ట్ర ప్రజలందరూ బాబుకి అండగా నిలిచి కాపాడు కుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో సీన్ ఎలా ఉండబోతుందో జగన్మోహన్ రెడ్డికి ఈపాటికే అర్థమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో జనం తరిమికొడతారని ముందే గ్రహించి, రాజకీయ కుట్రలతో చంద్రబాబుని, లోకేష్‌ని అక్రమంగా కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. జనం పదేపదే మోసపోరని, ఈసారి ఎవరిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలో ఇప్పటికే నిర్ణయిం చుకు న్నారని తెలిపారు. చివరిగా పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, నాగేశ్వరావు గారికి, ఇతర నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ :రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు త్వరలోనే ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ నెల్లూరు టిడిపి జిల్లా కార్యాలయం వద్ద టీడీపీ నేతలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ జగన్ పాలనలో సంతోషంగా లేరన్నారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్టును జాతీయస్థాయిలో అందరూ ఖండిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివద్ధికి బాటలు వేసిన చంద్రబాబు గొప్పదనం అలాంటిది అన్నారు. వైయస్ జగన్ నియంత పాలన సాగిస్తున్నారని ఇకనైనా నిజాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న టిడిపి నేతలకు శీతల పానీయాలు అందజేసి దీక్షను విరివింపజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజవర్గ పరిశీలకులు షేక్ కరీముల్ల నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, తెలుగు యువత అధ్యక్షులు తిరుమల నాయుడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆవుల రమణయ్య భౌతికఖాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఆవుల రమణయ్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో దీర్ఘాకాలం కాంపౌండర్‌గా, ల్యాబ్ టెక్నీషియన్ గా సేవలు అందించి మంగళవారం మృతిచెందిన ఆవుల రమణయ్యకు సిపిఎం నేతలు నివాళి అర్పించారు. ఆవుల రమణయ్య భౌతికఖాయాన్ని బుధవారం సిపిఎం జిల్లా నేతలు సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఆవుల రమణయ్య కమ్యూనిస్టు , అభ్యదయ భావాలు కలిగి పిపిసిలో వైద్యం కోసం వచ్చిన వారికి ఆయన అందించిన సేవలు ఎనలేనివన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆవుల రమణయ్యకు నివాళి అర్పించినవారిలో సిపిఎం నాయకులు కె అజయ్ కుమార్, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,ప్రజా వైద్యశాల డాక్టర్లు జి. రమేష్ బాబు, ఎం. వి. రమణయ్య తదితరులు ఉన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ సచివాలయ హెల్త్ కార్యదర్శులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక దొర తోపు సెంటర్, సి.ఆర్.పి డొంక ప్రాంతాల్లో గహాలకు వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలను కమిషనర్ బుధవారం పరిశీలించారు. అనారోగ్యానికి గురైన వారికి వివిధ రకాల పరీక్షలను నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ నుండి 45 రోజుల పాటు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలును అధికారులంతా పటిష్టంగా సమీక్షించనున్నారని తెలిపారు. అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు ఉన్నారు.



బెల్లం ఊట ధ్వంసం

పొదలకూరు :నెల్లూరు జిల్లా ఎస్ఇబి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నెల్లూరు పోలీస్ టీమ్, ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ పొదలకూరు, సిబ్బందితో కలిసి బిరదవోలు అడవి ప్రాంతంలో నాటు సారాయి, తాయారు చేస్తున్నారనే సమాచారంతో బుధవారం దాడులు నిర్వహిం చారు. 106 లీటర్ల నాటు సారాయి, గ్యాస్ సిలిండర్, గ్యాస్ స్టవ్, రియల్ మీ టచ్ ఫోన్, 20 మీటర్ల వాటర్ పైపు స్వాధీనం చేసుకున్నారు. 100 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేవారు. బడుగు రమేష్‌ను అరెస్ట్ చేసి కోర్టు కు హాజరు పరిచారు. సెబ్ పోలీస్, టీమ్ ఎస్ఐ బాలకష్ణ, సెబ్ డిటిఎఫ్ ప్రభాకర్‌రావు, పొదల కూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, సబ్-ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీని వాసులు, కానిస్టేబుళ్లు ఉన్నారు.



వినాయక విగ్రహాల నిమజ్జనం

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరులో వినాయకుడి విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం కోలాహలంగా జరిగింది. మాజీ సర్పంచి జనార్ధన్ ఏర్పాటు చేసిన గణేషు విగ్రహం ప్రజలను ఆకట్టుకుంది.మండలంలో సుమారు 16 గణేష్ విగ్రహాలు నిమజ్జనం కోసం రామాయపట్నం వద్దనున్న సముద్రానికి తరలిపోయాయి. గుడ్లూరులో ఆర్యవైశ్య కళ్యాణ కళ్యాణ మండపం దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం దగ్గర స్థానిక రజక పాలెంలో నిర్వాకులు 2000 మందికి పైగా అన్నదానం ఏర్పాట్లు బుధవారం నిర్వహిం చారు. అన్నదానం కార్యక్రమంలో పేద మధ్యతరగతి వర్గాల వారు ఎక్కువగా పాల్గొని భోజనం చేశారు.

నెల్లూరు :వినాయక చవితి పండుగను పురస్కరిం చుకుని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేషుని మట్టి ప్రతిమకు బుధవారం సాయంత్రం నిమజ్జన ఘట్టాన్ని పూర్తి చేశారు. నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్థానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ప్రాంగణంలోని స్వర్ణాల చెరువు గణేష్ నిమజ్జన ఘాట్ వద్దకు తరలించారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు మొబీన, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





సంస్థకు మంచి పేరు తీసుకురావాలి

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించడంతోపాటు, కష్టపడి పనిచేసి సంస్థకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్‌ఇ వి.విజయన్ వైసిపి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు సూచించారు. బుధవారం విద్యుత్ భవన్ లో నూతన ఎస్.ఈ. వి.విజియన్‌ని వైఎస్‌ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి. విజయన్‌ను వైయస్‌ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలిసి సత్కరించారు.రీజినల్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు మరియు డివిజన్ సెక్రెటరీ లు సాంబశివరావు, షరీఫ్,శివ,సంజీవ మూర్తి, మధు, సభ్యులు సురేష్,కేశవ, సుబ్రహ్మణ్యం, త్రివేణు, భాస్కర్, సుధ, సుబ్బరాయులు, చందు,షమిర్, హాజరత్, శ్రీనివాసులు,మోషే, షాహిద్, పాల్గొన్నారు.

విద్యార్థికి ఎంఇఒ అభినందనలు



ప్రజాశక్తి-ఉదయగిరి : 5వ తరగతి విద్యార్థి ఎస్.కె. ఎమ్‌డి రిహాన్ సామర్థ్య నైపుణ్యాలు అద్భుతంగా ఉన్నందున విద్యార్థిని, ఉపాధ్యాయురాలు ఎం శిరీషను ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు అభినందించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్య నైపుణ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితంలో పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే ఎక్కువ ఉన్నావని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను అభినందించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ ప్రతి విద్యార్థి భోజనానికి ముందు సబ్బుతో చేతులు పరిశుభ్రంగా కడుక్కునే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులను గమనించి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి ఎలా ఉందని విద్యార్థులను అడిగి సంతృప్తి వ్యక్తం చేయడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్, విద్యా సహాయకులు నారాయణ పాల్గొన్నారు.

పొదుపు మహిళలకు తోడ్పాటు అందించాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామాల అభివృద్ధికి పొదుపు మహిళలు తోడ్పాటు అందించాలని ఎపిఎం ఖాజా రహంతుల్లా పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో పొదుపు మహిళలతో పాటు సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులపాటు వినూత్నంగా జరిగే జాతీయ విజన్ కార్యక్రమంలో పొదుపు మహిళలు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు, ఐదు సంవత్సరాల తర్వాత గ్రామల అభివృద్ధి విజయం తెలుసుకునేలా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. మహిళలు కేవలం పొదుపుపై కాకుండా సామాజిక స్పృహపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మండలం మొత్తం 865 పొదుపు గ్రూపులు కలవని, అందులో 150 గ్రూపులకు బ్యాంకు లింకేజీ రుణం మంజూరు చేయించామన్నారు. స్త్రీ నిధి పథకంతో రూ.80 లక్షలు పొదుపు మహిళలకు అందించామన్నారు. ప్రభుత్వం అందించే పావలా వడ్డీ, 0 వడ్డీ సభ్యులందరికీ చేరాయన్నారు. నాలుగు రోజులు పాటు జరిగే జాతీయ విజన్ కార్యక్రమానికి మండలంలోని పొదుపు సభ్యులందరూ తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో సిసిలు సంఘ బంధం, సంఘమిత్ర, కార్యవర్గ సభ్యులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

జీవిత బీమాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామీణ తపాలా జీవిత బీమా అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో నడుస్తున్న పోస్టల్ శాఖ సేవలను అందరూ వినియోగించుకోవాలని సిబ్బంది అవగాహన ర్యాలీని నిర్వహించారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పోస్టల్ శాఖ ర్యాలీ నిర్వహిస్తూ వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖ అందించే సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లాలన్నారు. నెల్లూరు పోస్టల్ శాఖ సూపరింటెండ్ ఆదేశాల మేరకు ఈ జీవిత బీమాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాలసీ వల్ల ఆదాయ పన్ను రాయితీ నామినేషన్ సౌకర్యం, రుణ సౌకర్యం సదుపాయం కలదన్నారు. జనంలోకి మనం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న లే అవుట్‌లలో పక్కా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు హౌసింగ్ సిబ్బంది బ్యాంక్ ఖాతాలను ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం హౌసింగ్ శాఖ కార్యాలయంలో లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలకు పత్రాలను ఆ శాఖ అధికారులు పరిశీలించారు. ఐసిఐసిఐ బ్యాంక్ తరపున లబ్ధిదారులకు ఖాతాలు ప్రారంభించామని ఇప్పటివరకు 417 మంది లబ్ధిదారులకు ఖాతాలు ఏర్పాటు చేసినట్లు ఏఈ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ సిబ్బంది లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన కొలత ప్రకారం పక్కా గృహాలు నిర్మించుకోవాలన్నారు. నవంబర్ నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. హౌసింగ్ అధికారులు ఆదిశేషారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో వినాయక చవితి సందర్భంగా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి రాష్ట్ర అధ్యక్షులు కే.తిరుపాలు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులు రీత్యా యువత మాదకద్రవ్యాల బారిన పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా యువత మేల్కొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వినియోగదారుల ఫోరం చైర్మన్ కదిరి వెంకటరావు, ప్రకాశం జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ రషీద్, రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్, బి.మహేష్, పి.మల్లికార్జున, వై.సూర్యనారాయణ, మధుకృష్ణ, రసూల్ పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ఎస్ఈఆర్ డిగ్రీ కాలేజీలో బుధవారం ఆత్మకూరు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా జనంలోకి మనం నినాదంతో పోస్టల్ స్కీమ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు వంద మందికి పైగా హాజరయ్యారు. ఆత్మకూరు సబ్ డివిజన్ ఎస్‌పి పి.రాజగోపాల్ పోస్టల్ స్కీమ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ఆత్మకూరు పరిసరప్రాంతాల ప్రజలు ఈ సేవలు వినియోగించుకొని మరిన్ని పోస్టల్ అకౌంట్స్ తెరవాలని కోరారు. ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ వి.తౌలిండర్ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఉపయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్స్ సిహెచ్.వెంకయ్య, వై.మాలకొండయ్య, బిపిఎం, ఏబిపిఎంలున్నారు.

త్వరలో సహకార బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రంపేట బస్టాండ్ సమీపంలో నెల్లూరు జిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో అతి త్వరలో సహకార సొసైటీ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా సహకార బ్యాంక్ సిఇఒ. సి.శంకర్ బాబు తెలిపారు. బుధవారం ఆయన ఎఎస్‌పేటలో బ్యాంకు ఏర్పాటుకు పూర్తయిన పనులను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 13 కొత్త బ్రాంచీలు మంజూరయ్యాయని, ఐదు బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వాటిలో ఎఎస్‌పేట బ్రాంచ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అతి త్వరలో బ్రాంచ్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులకు వ్యాపారస్తులకు గృహ నిర్మాణాలకు విరివిగా రుణాలు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా 24 గంటలపాటు అందుబాటులో నగదు ఉండేలా ఎటిఎం, లాకర్ సౌకర్యం తమ బ్యాంకు బ్రాంచ్‌లో ఉందన్నారు. జనరల్ మేనేజర్ సరిత, డిజిఎం వి మధుసూదన్, ఎజిఎం ఎ.రమేష్, మేనేజర్ వెంకటసుబ్బారెడ్డి, రాజుపాలెం సొసైటీ కార్యదర్శి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ తీరు సరికాదు

ప్రజాశక్తి-కావలి : టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన పద్ధతి సరికాదని, అర్ధరాత్రి, అనారోగ్య పరిస్థితిలో మానసికంగా సిద్ధంగా లేని సమయంలో సిఐడి పోలీసులు అరెస్టు చేసిన పద్ధతి సరిగా లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్‌డి.విల్సన్ వ్యాఖ్యానించారు. గతంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న ఆయన ప్రస్తుతం అధికార ప్రతినిధి హోదాలో తొలిసారి కావలికి బుధవారం వచ్చిన సందర్భంగా స్థానిక నమస్కార్ హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. తప్పు చేసి ఉంటే ముందుగా తెలియజేసి, వారెంట్ ఇచ్చి, కోర్టుకు హాజరుపరిచి ఉండవచ్చన్నారు. దళితులకు అందాల్సిన సంక్షేమ పథకాల నిధులను దైవర్టు చేసి, తన సొంతంగా ఖర్చుచేస్తూ, తానేదో ఉద్ధరిస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఎస్‌సిల కోసం ఉన్న ఎస్‌సిఎస్‌పి, కెంఎస్‌పిడిని పథకాలను నిర్వీర్యం చేసి వాటికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసిన దళిత వ్యతిరేక ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోవూరు : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందడం, మరొకరు గాయపడిన ఘటన మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం పంచాయతీ సాలు చింతల ముంబై రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఒంటేరు సుబ్రహ్మణ్యం (62) సాలు చింతల ప్రాంతానికి చెందిన బత్తుల రమేష్(52) ఇరువురు గుంటుకట్ట వినాయకుడి గుడి వద్ద అన్నదాన కార్యక్రమంలో భోజనం చేసుకుని రోడ్డు పక్కన నడిచి వస్తుండగా సిద్ధిపురం నుండి బెజవాడ నాగరాజు లైన్మెన్‌గా విధులు ముగించుకుని నెల్లూరు వైపు తన కారులో వస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి పక్కనే నడుచుకుంటూ వెళ్తున్న ఇరువురు మీదికి దూసుకెళ్లింది. ఒంటేరు సుబ్రహ్మణ్యం (62) తీవ్ర గాయాలవగా బత్తుల రమేష్(52) అక్కడికక్కడే మృతి చెందారు. వీరిని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రంగనాథ్ గౌడ్ వెల్లడించారు.

ఆర్‌టిసి సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌టిసి బస్టాండ్‌ను ఆధునీకీకరించడానికి, ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంఎల్‌ఎ కావలి ఆర్‌టిసి బస్టాండ్‌ను గ్యారేజీని సందర్శిం చారు. వారిని కావలి డిపో మేనేజర్ ఆర్.శ్రీనివా సులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కె.వి. ఆర్ బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఇతర సూపర్‌వైజర్లు, సిబ్బంది, ఉద్యోగ సంఘం నాయకులు సాదరంగా పుష్ప గుచ్ఛాలతో శాలువాకప్పి ఆహ్వానించారు. బస్టాండ్‌లో ఉన్న డ్రెయినేజీని మెరుగు పరుచడానికి తగిన చర్యలు తీసుకొవాలని ఆదేశాలు ఇచ్చారు. గ్యారేజీని సందర్శించి గ్యారేజీ సిబ్బందితో మమేకమై వారి



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని దాదాపు 600మంది ఆర్‌టిసి కార్మికుల కుటుంబాలు తాము రెండుసార్లు గెలుపొందడానికి యూనియన్ లకు అతీతంగా ఇచ్చిన మద్దతు ఒక కారణమని, వారికీ మెరుగైన పెన్షన్ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. గ్యారేజీలో కూలింగ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. గ్యారేజీలో యార్డ్ కాంక్రీట్ ఫ్లోరింగ్ చేయించడానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీని చ్చారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారమయ్యే విధంగా అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానని హామీనిచ్చారు. గ్యారేజీలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఖాజా మొయిద్దీన్, వారి సూపర్‌వైజర్లు సిబ్బంది సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తదితరులు ఎంఎల్‌ఎను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, కలికి శ్రీహరిరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, గుడ్లూరు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో ట్రైనీ కలెక్టర్ పరిశీలన



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని అల్లంపాడు పోలింగ్ కేంద్రంలో బుధవారం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సిన్హా పరిశీలించారు. ఎన్నికల సమయంలో 2,3 కిలోమీటర్ల దూరం నుండి అల్లంపాడు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖాదర్‌పూర్ పంచాయతీ ప్రజలు స్థానిక ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆమె ఖాదర్‌పూర్ గ్రామాన్ని సందర్శించి పోలింగ్ స్టేషన్‌కు అనుకూలంగా ఉందా.. లేదా.. అని ఆమె స్వయంగా విచ్చేసి పరిశీలించారు. ఆమెవెంట తహశీల్దార్ ఆనందరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్ ఉన్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అనంతసాగరం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సెప్టెంబరు 25న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మహాధర్నాకు సంబంధించి నోటీసును అనంతసాగరం ప్రాజెక్టు సిడిపిఒకు వినతిపత్రం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నాగమణి, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను చేపట్టిన పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై సెప్టెంబరు 25న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21వ తేదీ నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు తగ్గకుండా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వివిధ రకాల యాప్‌లను రద్దు చేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.



నోటీసును అందజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే రిటైర్‌మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. మినీ వర్కర్స్ అందరినీ తక్షణమే మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, లబ్ధిదారులకు, పిల్లలకు నాణ్యమైన సరుకులు సరిపోయేంతగా ఇవ్వాలని, ఖచ్చితమైన కొలతలతో ప్రతినెలా 5వ తేదీ లోపు సెంటర్లకు సరుకులు అందజేయాలని కోరారు. సమస్యలపై జరిగే మహాధర్నా కార్యక్రమంలో ప్రతి అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. మహాధర్నా సందర్భంగా 25వ తేదీ అనంతసాగరం ప్రాజెక్టులో ఉండే ఏ అంగన్ వాడీ సెంటర్ కూడా తెరవమని సిడిపిఒకు వినతిపత్రం ద్వారా తెలియజేశామన్నారు. కార్యక్రమంలో అనంతసాగరం ప్రాజెక్టు నాయకులు సునీత, లక్ష్మి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి-కావలి : గత ఐదు నెలల నుండి మణిపూర్ లోమహిళల నగ్నప్రదర్శన, గ్యాంగ్ రేప్, హత్యలు దహనకాండలు జరుగుతూ అక్కడి అల్పసంఖ్యాక గిరిజన కుకీ తెగ తీవ్ర అభద్రతా భావంలో ఉంటే, కనీసం ఇంతవరకు మణిపూర్‌కు వెళ్లి బాధితులను పరామర్శించి, అక్కడి అసమర్థ ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలను పునరుద్ధరించక పోవడం అతి పెద్ద తప్పిదమని తెలిపారు. కాగా దానికి విరుద్ధంగా "మణిపూర్ మహిళా కార్యకర్తలను అదుపులో పెడితే తాము పదిరోజుల్లో అశాంతిని పరిష్కరించగలమని" కేంద్ర హోమ్ మంత్రి, అమిత్‌షా వ్యాఖ్యానించడం గర్హనీయమన్నారు. ఆయన చెప్పినట్లు అక్కడి మహిళా కార్యకర్తలు భద్రతా బలగాల విధులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలిపారు. ఇంతటి మహిళా వ్యతిరేక వ్యాఖ్యలను ప్రతి మహిళా, ప్రజాతంత్ర, మానవహక్కుల సంఘాలు తీవ్రంగా నిరసించాలన్నారు. వారికి మణిపూర్ మహిళా కార్యకర్తలు అవినీతి, అన్యాయాలకు, మాదక ద్రవ్యాలు, ఇతర సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల గురించి తెలియక తమకు తోచినట్లు మాట్లాడటం, వారి అజ్ఞానానికి మహిళలకు భరోసా కల్పించలేని అసమర్థతకు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికలను దృష్టి పెట్టుకుని మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ప్రభుత్వం " మానవతా దృష్టితో" మణిపూర్‌ను వెంటనే దర్శించి, రేపిస్ట్ – హంతకులను కఠినంగా శిక్షించేలా చర్యలను తీసుకుని, మణిపూర్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఫోర్స్ బాధ్యులు సి. శారద, (కన్వీనర్), ఎస్.ప్రభావతి, (ప్రెసిడెంట్), జి.అమంజ్యోతి (సెక్రటరీ), ఫాతిమా, నూర్జహాన్, సుజాత తదితర సభ్యులున్నారు.

కొనసాగుతున్న టిడిపి రిలే దీక్షలు



ప్రజాశక్తి-కావలి : నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు బుధవారం 7వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కావలి నియోజకవర్గ టిడిపి బిసి సంఘ నేతలు, బిసి విభాగం సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులందరూ అధిక సంఖ్యలో కూర్చున్నారు. పార్టీ శ్రేణులు "నేను సైతం – బాబు కోసం" అనే బోర్డును ఏర్పాటు చేసి సంతకాలను అందులో చేశారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లు, గ్రావెల్ అక్రమ రవాణా, లిక్కర్ మాఫియా పై స్థానిక ఎంఎల్‌ఎ, ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి కావాలనే రాజకీయ కక్షతో చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టించారన్న భావన ప్రతి ఒక్కరిలోనూ వ్యక్తమవుతుందన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం పతాక స్థాయికి చేరిందని, అరెస్టులు, కేసులు, బెదిరింపులతో రాష్ట్రాన్ని రౌడీ రాజ్యంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాత్కాలికంగా చంద్రబాబుని జైల్లో కూర్చోబెట్టి ఆనందం పొందగలరేమో కానీ, వాటిని ఎప్పటికీ నిరూపించలేరన్నారు. ఇక్కడున్న ప్రతిఒక్క కార్యకర్తా, చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్లే అంటూ రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమి తప్పదని తెలిపారు.

ఆస్తిలో వాటా ఇవ్వాలి : మేకపాటి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆస్థిలో తనకు రావాల్సిన వాటా ఇవ్వాలని ఉదయగిరి ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడులోని ఆయన నివాసంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అన్నదమ్ముల ఆస్తుల్లో తన ఇచ్చేశానని రాజమోహన్ రెడ్డి చెప్పుకోవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు మీసమంత కూడా తనకు ఇవ్వలేదని, తనకు రావాల్సిన దాంట్లో 10శాతం అయినా ఇస్తే తన బిడ్డను తనను నమ్ముకున్న భార్యకు ఆదరణ చూపుతానని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా గుండె వ్యాధిలో దగ్గరుండి చూసుకున్న తన కూతురు, భార్య శాంతి కుమారిని దుష్ట శక్తులు అని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. ఇద్దరు చెప్పుడు మాటలతో అన్నాదమ్ముల బంధం కుటుంబ పరువు రోడ్డుకి ఎక్కిందని ఆవేదన చెందారు. జగన్మోహన్ రెడ్డి కోసం ఎన్నో కష్టాలు పడి



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

రాజీనామా చేసి ఎంతో ఆయనకి సపోర్ట్ చేసిన ఏకైక ఎంఎల్‌ఎను తానేనని, ఇంత చేసినా తనకు టికెట్ ఇవ్వము అని చెప్పడంతో చాలా బాధేసిందన్నారు. అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడును జగన్మోహన్ రెడ్డి అరెస్టు చేయించారని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని ఇంతటితో జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు స్వస్తి పలుకుతుందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

విద్యార్థుల అభివృద్ధిలో గురువుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి గురువుల పాత్ర చాలా ముఖ్యమని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారులు ఎస్‌కె నజీర్, చలపతిరావు అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో ప్రాంగణంలో మహమ్మద్ నజీర్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహమ్మద్ నజీర్‌కు సన్మానం నిర్వహించారు. మహమ్మద్ నజీర్ మండలంలోని కరటంపాడు ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజులలో ఉద్యోగ విరమణ చేయబోతున్న నజీర్‌కు ఆయన మిత్రబృందం ఆత్మీయ సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని మిత్రబృందం తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని అన్నిటికంటే విలువైన వృత్తి ఉపాధ్యాయుడు వృత్తిని కొనియాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా



ఎంఇఒ నజీర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

లక్ష్మీపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను అభివృద్ధి చేయడమే కాకుండా గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడతారని కొనియాడారు. తల్లిదండ్రుల తర్వాత గురువేనని గురువులను గౌరవించడం అందరి బాధ్యత అని తెలియజేశారు. నజీర్ ఆత్మకూరు మండలం జన విజ్ఞాన వేదిక యుటిఎఫ్ సంఘాలలో కార్యకర్తగా నాయకునిగా సుదీర్ఘకాలం పని చేశాడు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు లక్కు కృష్ణ ప్రసాద్, 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, జెవివి జిల్లా నాయకులు హరికృష్ణ, మురళీకృష్ణ, మల్లికార్జున, నాగేంద్ర వాగాల శ్రీహరి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ సాదిక్ హుస్సేన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సింగనపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను బుధవారం జిల్లా అడిషనల్ డిఎంఎల్ హెచ్ఒ, జిల్లా జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇద్దరు ప్రాథమిక వైద్యాధికారులు మరో ఇద్దరు పలురకాల వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొంటారని తెలిపారు. వీరు 7 రకాల వ్యాధులకు సంబంధించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు, 105రకాల మందులతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించనున్నారన్నారు. వ్యాధిగ్రస్తులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించు తేదీ, స్థలం, సమయానికి సంబంధించిన టోకెన్‌లను సింగనపల్లి సచివాలయ పరిధిలోని బాట గ్రామస్తులకు జారిచేశామన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జావీద్, సూపర్‌వైజర్లు సంషుద్దీన్ (సిసి), జగన్, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీకి చెందిన కావలి డివిజన్ ఎన్‌టిఆర్ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు భీమవరపు మధు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితం కావడంతో వైద్య సహాయ నిమిత్తం కాంద్ర యువ నేస్తం వ్యవస్థాపక అధ్యక్షుడు సతీష్ నాయుడు బుధవారం రూ.11 వేలు ఆర్థిక సాయాన్ని ఆయన తరపున బృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమవరపు మధు త్వరితగతిన అనారోగ్యం కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ఆర్థికసాయం అందజేసినందుకు సతీష్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. భీమవరపు మధు కుటుంబ సభ్యులు సతీష్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంద్ర మల్లికార్జున నాయుడు, పీట్ల ప్రత్యూష, నాగులవరం సతీష్ నాయుడు, యువత బృందం పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద బుధవారం ఒక గుర్తుతెలియని వ్యక్తి(65) మృతదేహాన్ని గుర్తించి ఆర్‌టిసి సిబ్బంది గుర్తించి 1వ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సిఐ శ్రీనివాసరావుకి సమాచార మందించగా, 1 పట్టణ ఎస్ఐ అంబేద్కర్, రైటర్ షఫీ ఆ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆడిట్‌కు రికార్డులు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధి హామీ పథకంలో భాగంగా జరనున్న సోషల్ ఆడిట్‌కు సంబంధించిన రికార్డులను సిద్ధం చేయాలని ఎపిఒ శ్రీనివాసరావు సిబ్బందికి ఆదేశించారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో మండలంలోని 17 పంచాయతీలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా డ్వామా అధికారుల ఆదేశాల మేరకు పనులు జరిగిన ప్రదేశం, కూలీలకు ఇచ్చిన నగదు, మస్టర్లు, జాబ్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ అన్ని వివరాలతో రికార్డులు సర్వం సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్ఎలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సీతారామపురం : మండల అధ్యక్షురాలు చింతంరెడ్డి పద్మావతి అధ్యక్షతన బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. పలు అంశాలపై అధికారులు చేపట్టిన కార్యక్రమాల గురించి సమావేశంలో వివరించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు, మారంరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షుడు రామి శెట్టి తిరుపతయ్య, వైస్ ఎంపిపి శారమ్మ, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు వెంకటసుబ్బమ్మ, వెంకటమ్మ, ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు, ఎంఇఒ మస్తాన్‌వలీ, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


వినాయక నిమజ్జన ఉత్సవాలు

ప్రజాశక్తి-సీతారామపురం : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న లడ్డు వేలం పాటలు ఎంతో ఆసక్తి కలిగిస్తుంటాయి. మండలంలోని గుండుపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం లడ్డు వేలం కార్యక్రమం మండలంలో చర్చినియాంశంగా మారింది. లక్షల రూపాయల్లో లడ్డు వేలం పాడి భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం గుండుపల్లి గ్రామంలో వినాయక చవితి చివరి రోజులో భాగంగా వినాయక విగ్రహం నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రాచాల కొండలరాయడు అనే వ్యక్తి రూ.2,15,000లతో లడ్డు విజేతగా నిలిచాడు. బూజునూరి అశోక్ ప్రతాప్ రెడ్డి రూ.40వేలతో కలశం విజేతగా, నల్లమేకల శివయ్య తండ్రి వెంగయ్య రూ.19వేలతో చెరకు విజేతలుగా నిలిచారని వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు కప్ప ప్రభాకర్ రాజు, కప్ప ప్రదీప్ రాజు, రమణ, సురేంద్ర, రాజు, వెంకటేష్ తెలిపారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రంలోని హైస్కూల్ వీధిలో బాల గణేష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా హై స్కూల్ రోడ్లో తాత్కాలిక ఘననాథుడు విగ్రహం ఏర్పాటు చేశారు. లడ్డుకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో గంగవరపు శివ అనే యువకుడు రూ.46 వేలకు లడ్డును దక్కించుకున్నాడు. అనంతరం మేల తాళాలతో గణేశుడిని వాడవాడల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ పి.నరేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో వినాయక చవితి నిమజ్జోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జనోత్సవం స్థానిక పోలీసులు మున్సిపల్ అధికారులు చెరువు వద్ద నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయడంతో పట్టణంలోని గణేష్ విగ్రహాలు ఊరేగింపులు డీజేలతో యువత నృత్యాలు చేస్తూ ఊరేగింపులు కొనసాగాయి. అత్యధికంగా నెల్లూరుపాలెంలోని 23వ వార్డు కౌన్సిలర్ కామాక్షయ్య వార్డులో వినాయక చవితి విగ్రహం వద్ద లడ్డు వేలం పాటలో రూ.60,116 చెరుకూరి హజరత్తయ్య లడ్డు పాట పాడుకున్నారు. నాగేంద్రపురంలో గణేష్ విగ్రహం వద్ద రూ.41000 లడ్డు పాట దోర్నాధుల క్రాంతికుమార్ పాట పాడారు. అలాగే ఆత్మకూరు పట్టణంలో బిఎస్ఆర్ కాలేజీ ప్రాంగణంలో గణేష్ విగ్రహం వద్ద లడ్డు వేలం పాటలో రూ.40,500 లడ్డును కైవసం చేసుకున్న స్పార్క్ సిటీ నివాసి స్టాంపు రైటర్ హరీష్ నాయుడు దంపతులు సొంతం చేసుకున్నారు. ఆత్మకూరు నేతాజీక్లబ్ వెనకవైపు నారాయణరావుపేట వినాయకుని విగ్రహం వద్ద లడ్డు వేలం పాట ముసలయ్య కూతురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మానసా రూ.లక్షా,32వేలతో సొంతం చేసుకున్నారు. గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను ఎస్ఐ ముత్యాలరావు వారి సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ సిబ్బంది మున్సిపల్ అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాలను క్రేన్ ద్వారా నిమజ్జనం చేశారు. పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ గిరిజన కాలనీ వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా మహిళలు కోలాటాలతో ప్రజలను ఉత్సాహపరిచారు. పోటీ పడి మరీ దక్కించుకున్నారు. యాదవవీధి, బ్రాహ్మణవీధి, ఉత్తరాసవీధి, బలిజవీధి, వైశ్య బజార్, జగన్నాథరావుపేట, మేధా స్కూల్ వీధిలో చిన్నారులు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం, ఎసిఎస్ఆర్ కాలనీ, తదితర ప్రాంతాల నుండి ఊరేగింపు గణేష్ మహారాజ్ కీ జై అంటూ భక్తులు కోలాహలంగా డీజే పాటలతో యువత ఉర్రూతలూగించారు.



ప్రజాశక్తి-కావలి : 33వ వార్డులోని కమ్మర వీధిలోని వారందరూ కలిసి వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా ఆటలపోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి చీరలు, బాక్సులు, గిఫ్టుగా అందజేశారు. పై కార్యక్రమం వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి అమరావేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో. బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఘటం శ్రీనివాసులు, ఘట్టం చంద్రశేఖర్, ఘటం చెంచయ్య, ఘటం నాగరాజు, కాంద్రాతి నాగరాజు, కాంట్రాతి చెంచయ్య, కంగ్రాతి సుమన్, కాంద్రాతి మహేష్, అంబాలకర్ర హనుమంతరావు, వార్డు సచివాలయం కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వార్డు గృహ సారథులు పసుపులేటి మంజుల, ఘట్టం సుబ్బారావు, కాషా విజయ్, వార్డులోని ప్రజలు అందరూ పాల్గొన్నారు.



స్విమ్మర్స్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దామర మడుగు మండల పరిధిలోని ఎగువ పల్లిపాలెంలో పెన్నా స్విమ్మర్స్ ఆధ్వర్యంలో బుధవారం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘమిత్ర కరస్పాండెంట్ రవీంద్ర రెడ్డి, ఎస్ఐ బాలకోటయ్య, శ్రీనివాసులు, టీచర్ యుగంధర్ రెడ్డి, శంకర్, శివ, చంద్రయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను మూడవ రోజైన బుధవారం ఘనంగా నిమజ్జోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

క్రీడాకారులకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇటీవల జాతీయ స్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీలలో ఆత్మకూరు పట్టణానికి చెందిన సుబ్బరాజు, విజయవర్ధన్ అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ తరపున హర్యానాలో జరిగిన గ్రాఫ్ లింక్ కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలు పాల్గొని గెలుపొంది సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ సాధించిన శుభ సందర్భంగా బుధవారం ఆత్మకూరు పట్టణం 4వ వార్డు జగన్నాధరావు పేట వినాయక స్వామి ట్రస్ట్ అద్వర్యంలో వినాయక మండపంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరాధ్యక్షులు జవహర్ లాల్, ట్రస్ట్ చైర్మన్ కేత చిన్న మస్తాన్ రెడ్డి, 20 వార్డు కౌన్సిల్ సూరా.భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో..

E.P.No. 9 / 2023
O.S.No. 81 / 2018

Between:-
B. Lakshmi Rajam
and others ... D.H.Rs
Vs
V. Brahmaiah ... J.D.R

Notice

To,
Vemulapati Brahmaiah,
S/o **Venkataiah,** Kunkuvari Palem (Village), Kondapuram Mandal, SPSR Nellore (Dt),
అనువారికి,

ఈ నంబరున D.H.R. E.P. దాఖలు చేసి యున్నందుకు మీకు U/Order 21, Rul 66 and 64 CPC నోటీసు నిమిత్తం వాయిదా **తే05-10-2023ది** కి వేయబడి ఉన్నది. ఆదినము **పగలు 10.30 గంటలకు** పై కోర్టు వారి యెదుట నీవు హాజరై, ఆక్షేపణలు తెలుకొనవలెను. లేనియెడల నీపరోక్షమందు ఎక్స్ పార్టిగా తీర్మానించి బహిరంగవేలం వేయబడును.

ఇట్లు,
కె.వెంకటేశ్వర్లు, యస్.యక్స్.కెనడి
DHR అడ్వకేట్స్, కావలి.